# నమస్తే తెలంగాణ

# నాగర్‌కర్నూల్

3 | మహబూబ్‌నగర్, ఆదివారం 9 మార్చి 2025 | NAGARKURNOOL






నాడు జీవనదిగా..
నేడు ఎడారిగా..
పెద్దవాగు వెలవెల

కేసీఆర్ ప్రభుత్వంలో మూసాపేట-అడ్డాకుల మండలంలో పారుతున్న పెద్దవాగు ఏడాది పొడవునా నీటితో జలకళను సంతరించుకున్నది. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టేందుకు చెక్‌డ్యాంలు నిర్మించారు. దేవరకద్ర నియోజకవర్గంలో నాటి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రత్యేక చొరవ.. కేసీఆర్ సహకారంతో పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టారు. ఎంజీకేఎల్‌ఐ పథకం ద్వారా కృష్ణా జలాలు పారడంతో వాగు తడారకుండా ఉండేది. కానీ నేడు కాంగ్రెస్ సర్కారు వచ్చాక వేసవి ప్రారంభంలోనే ఎడారిని తలపిస్తోంది. దీంతో పరిసర గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. బోర్లలో నీటిమట్టం గణనీయంగా తగ్గడంతో పలు చోట్ల పంటలు ఎండుతున్నాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టోపోతుండగా.. అప్పులు మీదపడుతున్నాయి.

– మూసాపేట, మార్చి 8



- పడిపోయిన భూగర్భ జలం.. ఎండుతున్న పొలం
- పశువులకు మేతగా వరి, వేరుశనగ పంటలు
- వందల ఫీట్లు బోర్లు వేసినా కానరాని నీటి జాడలు
- పైర్లు కాపాడుకునేందుకు రైతుల పాట్లు
- పట్టించుకోని ప్రభుత్వం

# అడుగంటిన ఆశలు



ఎండిపోయిన నెట్టెంపాడు డీ-9 కాల్వ

కేటీదొడ్డి మండలం కొండాపురం శివారులో నీళ్లు లేక నెర్రలు బారిన వరి



కేటీదొడ్డి మండలం కొండాపురం శివారులో నెట్టెంపాడు డీ-9 కాల్వకు వేసిన మోటర్లు



పాతపల్లి శివారులో వరిపంట ఎండిపోవడంతో మేస్తున్న మేకలు

గద్వాల, మార్చి 8 : జోగులాంబ గద్వాల జిల్లాలోని కేటీదొడ్డి, గట్టు మండలంలోని రైతుల చివరి ఆయకట్టుకు నీరు రాక అనేక అవస్థలు పడుతున్నారు. ఇటు అధికారులు, అటు నాయకులకు తమ గోడు వెళ్ల బోసుకున్నా ఎవరూ పట్టించుకోకపోవడంతో దిగాలు చెందుతున్నారు. తమ కు కాంగ్రెస్ సర్కారు కష్టా లను తెచ్చిపెట్టిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోటి ఆ శల తో అప్పులు చేసి సాగు చేసిన పంటల కు నీరు అందక కండ్ల ముందే ఎండిపోతుంటే అన్నదాతల గుండెలు బరువెక్కుతున్నాయి. బీఆర్ ఎస్ పాలనలో రైతులకు ఎ టువంటి నీటి, విద్యుత్ కష్టాలు లేకపోవడంతోపాటు సీజన్ ప్రారంభం కాగానే రైతుల ఖాతాల్లో రైతుబంధు జమచేయడంతో పదేండ్ల పాటు సాగు సంబురంగా సాగింది. రేవంత్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతులను గాలికొదిలేసింది. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీల్లో ఒక్క హామీ కూడా పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడంతో రైతులకు ఎ టువంటి చేయూత లేక అవస్థలు పడుతున్నారు. జిల్లాలో కరువు ఛాయలు అలుముకున్నాయి. కేటీదొడ్డి మండలంలోని కొండాపురం, ఈర్లబండ, గంగన్‌పల్లి, వెంకటాపురం, గువ్వలదిన్నె, ఇర్కిచేడ్, గట్టు మండలంలోని పెంచికలపాడ్, గట్టు గ్రామాల్లో రైతులు సాగు చేసిన వరి పంటకు పూర్తిస్థాయిలో నీరందక పోవడంతో ప్రస్తుతం పొట్ట మీద ఉన్న పైరు ఎండిపోతుండడంతో రైతులు ఏం చేయాలో పాలుపోక దిగాలు చెందుతున్నారు. కేటీదొడ్డి, గట్టు మండలంలో సుమారు 8,500 ఎకరాల్లో రైతులు వరిపంట సాగు చేశారు. ఈ పంటలకు 104 ప్యాకేజీ ద్వారా ర్యాలంపాడ్ రిజర్వాయర్ నుంచి సాగునీరు అందించాల్సి ఉన్నది. అయితే 4టీఎంసీల నీరు నిల్వ ఉండాల్సిన రిజర్వాయర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం నాసిరకం పనులు చేయడంతో రిజర్వాయర్ నుంచి నీరు లీకేజీల ద్వారా బయటకు వస్తుండడంతో ప్రస్తుతం 1.5టీఎంసీ నీరు కూడా నిల్వ లేని పరిస్థితి నెలకొన్నది. ఈ రిజర్వాయర్ కింద కేటీదొడ్డి మండలంతోపాటు గట్టు మండలంలో కొంత భాగం, మల్దకల్ మండలంలో పొలాలకు నీరు పారు తున్నది. గట్టు, కే టీదొడ్డి శివారులో సుమారు 500 ఎకరాలకు పైగానే చివరి ఆ యకట్టుకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. చివరి ఆయకట్టు వరకు నీరు ఇచ్చి తమ పంట పొలాలను కాపాడాలని రైతులు కలెక్టరేట్ వద్ద ఆందోళన చేసినా ఇప్పటి వరకు సాగునీటిపై అధికారులు గానీ, సర్కారు గానీ ఎటువంటి హామీ ఇవ్వలేదు. మంత్రితోపాటు ఎమ్మెల్యే కర్ణాటక నుంచి 4టీఎంసీల నీరు విడుదల చేస్తారని చెప్పి రైతులను మోసం చేశారు. ఇప్పటి వరకు కేవలం 0.45 టీఎంసీల నీటిని మాత్రమే కర్ణాటక విడుదల చేసింది. మిగతా నీరు విడుదల చేస్తే తప్పా గద్వాల నియోజకవర్గంలో పంటలు చేతికొచ్చే పరిస్థితి లేదు. కేటీదొడ్డి మండలంలో ప్రభుత్వంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### చివరి వరకు నీరు రావడం లేదు..



ర్యాల్యంపాడ్ రిజ ర్వాయర్ ద్వారా తమ పంటలకు నీరు వస్తుందనే ఆశతో రెండున్నర ఎకరాల్లో వరి సాగు చేశా. ప్రస్తుతం పంట చేతికొచ్చే సమయంలో నీరు రావడం లేదు. మాపై పొలాల రైతులు మోటర్లు పెట్టుకోవడంతో చివరి ఆయకట్టు వరకు నీరు రావడం లేదు. బోరు ద్వారా ఎకరానికి నీరు పారుతున్నది. ఎకరంన్నర పంట ఎండిపోయే దశకు చేరుకున్నది. ఇప్పటి వరకు ఎకరాపై సుమారు రూ.25వేలకు పైగానే ఖర్చు చేశా. నీళ్లు రాకపోతే మాకు కన్నీళ్లే.

- రంగస్వామి,గంగన్‌పల్లి

### పై పొలాలకు కరెంటు సరఫరా ఇవ్వొద్దు..



నేను 8ఎకరాలు వరి పంట సాగు చేశా. అందులో ప్రస్తుతం మూడెకరాలు పూర్తిగా ఎండిపోయే దశకు చేరుకున్నది. ఇప్పటికే రూ.80వేల వరకు ఖర్చయ్యింది. వారబంధి ద్వారా యాసంగి పంటలకు నీళ్లు వదులుతున్నారు. వారంలో నాలుగు రోజులు నీళ్లు వదిలితే మా పొలాలపై రైతులు మోటర్లు పెట్టి నీటిని తోడుకుంటున్నారు. దీంతో కిందున్న పంటలకు నీళ్లు రావడం లేదు. రెండు రోజులు పైన ఉన్న రైతులకు, రెండు రోజులు కింద సాగు చేసుకున్న రైతుల పొలాలకు నీళ్లు ఇస్తే కొంత పండుతయి. కలెక్టర్, విద్యుత్‌శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి.

- అశోక్, కొండాపురం

### రెండెకరాలు ఎండిపోయింది..



మూడెకరాల్లో వరి సాగు చేశా. చివరి ఆయకట్టుకు నీళ్లు అందకపోవడంతో రెండు ఎకరాలు ఎండిపోయే దశకు చేరుకున్నది. ఎకరా పంటను బోరు ద్వారా కాపాడుకుంటున్నా. వారబంధి కాకుండా నెల రోజులు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేస్తే రైతులు గట్టెక్కే అవకాశం ఉన్నది. ఆ దిశగా అధికారులు, ప్రభుత్వం చొరవ చూపాల్సిన అవసరమున్నది.

- తిమ్మారెడ్డి, కొండాపురం

# సమాజంలో.. మహిళల పాత్ర గొప్పది

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- మహిళా దినోత్సవం సందర్భంగా వయోవృద్ధులకు సన్మానం



మాట్లాడుతున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్, మార్చి 8 : సమా జంలో మహి ళ పాత్రం ఎంతో గొప్పదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాల యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ అధ్యక్షతన ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ ఉత్సవాలకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి, సింగిరెడ్డి వాసంతి దంపతులు హాజర య్యారు. ముందుగా మహి ళలతో కలిసి సింగిరెడ్డి వాసంతి కేక్ కట్ చేసి శుభా కాంక్షలు తెలు పుకున్నారు. అదేవిదంగా మాజీ మంత్రి మహిళా వయోవృద్ధులను ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. బీఆర్‌ఎస్ పార్టీ మాజీ మహిళా ప్రదిని ధులను సింగిరెడ్డి వాసంతి సన్మానిం చారు. మహి ళలకు ఏర్పాటు చేసిన భోజనాన్ని నిరంజన్‌రెడ్డి స్వయంగా వడ్డిం చారు. అనం తరం ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలను ప్రోత్సహిం చాలన్నారు. మహిళలు నిరంతర శ్రమ జీవులని, వారిని గౌర విం చకోవడం మన బాధ్యత అన్నారు. అవ కాశాలు వస్తే అద్భుతాలు సృష్టిం చగలరని అన్నారు. రాజ్యాంగం కల్పిం చిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని మహి ళలకు సూచిం చారు. అదేవిధంగా సింగిరెడ్డి వాసంతి మాట్లాడుతూ కేసీఆర్ సర్కారులో మహిళలకు కల్యాణలక్ష్మి, వడ్డీలేని రుణాలు, కేసీఆర్ కిట్టు, ప్రసూతి దవా ఖానలు ఏర్పాటు చేసి మహి ళ అభ్యున్నతికి తోడ్పాటునందించారన్నారు. నా ఎదుగుదలలో తన భర్త నిరంజన్‌రెడ్డి ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. అనంతరం పలువురు మహిళలు మాట్లాడుతూ నిరంజన్‌రెడ్డి ఓడిపోవడం దురదృష్టకరమని, ఆయన ఓటమితో నియోజకవర్గంలో అభివృద్ధి ఆగిపో యిం దన్నారు. రైతు బంధు, రుణమాఫీ, పింఛన్లు ఆగిపోయి అవస్థలు పడుతున్నారన్నారు. ఈ సారి ఎన్నికల్లో నిరంజన్‌రెడ్డిని బంపర్ మెజార్టీతో గెలిపిం చుకుం టామని ప్రతిన బూనారు. కార్యక్రమంలో మాజీ ప్రజా ప్ర తిని ధులు సంధ్య, అలేఖ్య, భారతి, బీఆర్‌ఎస్ నేతలు గట్టుయాదవ్, వాకిటి శ్రీధర్, అశోక్, రాములు, కృష్ణయ్య, కృష్ణానాయక్, రఘుప తిరెడ్డి, మాణిక్యం, దిలీప్‌రెడ్డి, జగన్నా థునాయుడు, పరంజ్యోతి, రాము, గులాం ఖాదర్‌ఖాన్, జోహెబ్ హుస్సేన్ పాల్గొన్నారు.

## అడవిలో అగ్ని ప్రమాదం

మహ్మదా బాద్ మార్చి 8: మహ్మదా బాద్‌ఫారెస్టు రేంజ్ అట వీ ప్రాం తంలో దాదాపు అర కిలో మీటరు మేర మంటలు వ్యాపించి అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. శుక్రవారం ధర్మాపూర్ అటవీ ప్రాంతంలో ప్రమా దవ శాత్తు అడవికి నిప్పం టుకుని చుట్టుపక్కల అర కిలో మీటరు వరుకు మంటలు వ్యాపిం చాయి. ఎండల తీవ్రత వల్ల చెట్లు కాలి బూడిదయ్యాయి. సమా చారం అందుకున్న అటవీ శాఖ అధికారులు సకాలంలో స్పందించి మంటలను అదుపులోకి తీసుకొ చ్చారు.



మూసాపేట మండలం కనకాపూర్ శివారులో ఎండిపోయిన వరిని చూపిస్తున్న రైతు వెంకటేశ్



కనకాపూర్ శివారులో ఎండిపోయిన వరిపంట

# పంట ఎండే.. గుండె మండే..

- పాలమూరు జిల్లాలో పాతాళానికి జలం
- కష్టపడి సాగు చేసిన పంట కండ్ల ముందే మేతకు
- పనిచేయని బోరుమోటర్లు.. ఎండిన కాల్వలు
- ఆందోళనలో అన్నదాతలు

మూసా పేట, మార్చి 8 : కేసీఆర్ పాలనలో ఉమ్మడి మహబుబ్‌నగర్ దశాబ్ద కాలంపాటు పచ్చని పంటలతో కళక ళలా డింది. మార్పు కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకొచ్చారు. కానీ ప్రజలు ఊహించిన మార్పు కాకుండా మరో మార్పు మొదలైంది. రైతుల బతుకులు ఆగమవుతున్నాయి. నేటికీ ఇంకా రుణమాఫీ కాక, రైతు భరోసా లేక ఎంతో మంది అన్నదాతలు ఆర్థికంగా చితికిపోతున్నారు. సాగు చేసిన పంటలు కండ్ల ముందే ఎండిపోతుంటే కన్నీరు పెడుతున్నారు.

మహబూ బ్‌నగర్ జిల్లా మూసా పేట మండలంలోని చక్రాపూ ర్‌కు చెందిన రైతు ఉప్పరి వెంకటేశ్‌కు కనకా పుర్ శివారులో నాలుగు ఎకరాల భూమి ఉన్నది. అందులో మూడు వ్యవసాయ బోరు మోటర్లు ఉన్నాయి. అతడి పొలంతో పాటు మరికొంత పొలాన్ని కౌలుకు తీసుకొని వరి సాగుచేశాడు. ఇప్పటి వరకు పెట్టుబడి రూ.లక్ష వరకు వెచ్చిం చినట్లు తెలిపాడు. 15రోజుల నుంచి భూగర్భజలాలు అడుగం టిపోయి పంటకు నీళ్లు అందడం లేదు. దీంతో ఎలాగైనా పంటను కాపాడుకోవాలని మరో బోరును వేయించారు. 450 ఫీట్ల లోతువరకు బోరు వేయించినా చుక్క నీరు రాకపోవ డంతో రైతుకు మరింత నష్టం వచ్చింది.

చక్రా పూర్‌కు చెందిన రైతు ఉప్పరి మల్లే శ్‌కు సొంతంగా రెండెకరాలు ఉండగా వరి పంట సాగు చేశాడు. బోరు మోటరు నుంచి నీళ్లు రాకపోవడంతో పంట ఎండిపోతుంది. ఎలాగైనా పంటను కాపా డుకోవాలని బోరును తవ్విం చాడు. ఏకంగా 700మీటర్ల వరకు వ్యవ సాయ బోరును తవ్వించినా చుక్క నీరు రాక పోవ డంతో రైతు దిక్కు తోచని స్థితిలో పడిపో యాడు

మహబుబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలంలోని చక్రాపూర్‌కు చెందిన రైతులు సాయిలు కనకాపూర్ శివారులో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకొని వరి సాగుచేశాడు. కానీ 30ఏండ్లు ఎండిపోని బోరుమోటరు ఎండిపోయింది. దీంతో వేసిన పంట కండ్ల ముందే ఎండిపోతుంటే బరువెక్కిన హృదయంతో రైతు ఆవేదన చెందుతున్నాడు.



మూసాపేటకు ఎందిన రైతు గోవిందుగారి సాగర్‌కు కనకాపూర్ శివారులో రెండెకరాల వ్యవసాయ భూమి ఉన్నది. వరి సాగుచేశాడు. బోరుమోటరులో నీళ్లు రాక పంటఎండిపోతున్నది. చేసేది లేక గొర్రెలను మేపేందుకు వది లేశాడు. వేలకు వేలు పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోయానని అవేదన చెందుతున్నాడు.

## డెడ్ స్టోరేజీకి ఆర్డీఎస్

అయిజ, జనవరి 8 : కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్ట డెడ్‌స్టోరేజీకి చేరుకున్నది. ఎగువ నుంచి నీటి ప్రవాహం నిలిచిపోవడంతో ఆనకట్ట అడుగంటింది. దీంతో శనివారం ఆర్డీఎస్ ప్రధానకాల్వకు చుక్కనీరు చేరలేదు. టీబీ డ్యాం నుంచి ఆర్డీఎస్, కేసీ కెనాల్ జాయింట్ ఇండెంట్ నీటిని ఈనెల 5 నుంచి కర్ణాటకలోని ఎల్‌ఎల్‌సీ గుండ్లకేరీ ఎస్కేప్‌ల 4వేల క్యూసెక్కులను విడుదల చేస్తుండగా, ఆదివారం ఉదయం ఆనకట్టకు నీళ్లు చేరుకునే అవకాశం ఉందని ఆర్డీఎస్ ఈఈ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆర్డీఎస్ ఆయకట్టుకు సకాలంలో నీళ్లు చేరకపోతే పంటలు ఎండిపోయే అవ కాశాలు ఉన్నాయని రైతులు ఆందో ళన చెందుతున్నారు. ఆనకట్టకు నీళ్లు చేరగానే పంటలకు విడుదల చేయాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

**టీబీ డ్యాంలో క్రమేపీ తగ్గుతున్న నీటి నిల్వలు..**

కర్ణాటకలోని తుంగభద్ర డ్యాంలో నీటి నిల్వలు క్రమేపీ తగ్గుతున్నాయి. కర్ణాటక, ఏపీ, తెలం గాణ రాష్ట్రాల సాగు, తాగునీటి అవసరాలకు డ్యాం ద్వారా నీటిని విడుదల చేస్తుండటంతో నీటి మట్టం తగ్గుతున్నది. వేసవిలో తాగునీటి అవ సరాలకు 20టీఎంసీలను నిల్వ చేసే అవ కాశం ఉందని టీబీ బోర్డు అధికారులు చెబుతున్నారు. శనివారం అవుట్‌ఫ్లో 10,051 క్యూసెక్కులుగా ఉన్నది. 105.788 టీఎంసీల గరిష్ఠ సామర్థ్యం కలిగిన టీబీ డ్యాంలో ప్రస్తుతం 27.345 టీఎంసీల నీటి నిల్వ ఉన్నదని బోర్డు సెక్షన్ అధికారి రాఘువేంద్ర తెలిపారు.



# రెస్క్యూ.. హైరిస్క్

- ఎస్‌ఎల్‌బీసీలో కొనసా గుతున్న సహాయక చర్యలు
- మృతుల జాడ గుర్తిం చని జాగిలాలు • 15 రోజులైనా పూర్తిగా తొలగని మట్టి
- బయటకు టీబీఎం శక లాలు • వినియో గంలోకి రాని కన్వేయర్ బెల్ట్



సహాయక చర్యలు చేపడుతున్న రెస్క్యూ బృందాలు

నాగర్‌క ర్నూల్/అచ్చం పేట, మార్చి 8 : ఎస్‌ఎ ల్‌బీసీలో చిక్కుకున్న కార్మికుల జాడ ఎంతకీ కానరావడం లేదు. 15 రోజులుగా ఎనిమిది మంది మృతదేహాల కోసం 11రెస్క్యూ టీమ్‌లోని దాదాపు 580 మందికిపైగా సహాయక చర్యలు చేప డుతున్నప్పటికీ ఫలితం లేక పోతున్నది. రాడా ర్‌ద్వారా గుర్తిం చిన స్థానాల్లో శనివారం రెండు చోట్ల పూర్తిస్థాయిలో మట్టిని తొలగిం చినప్పటికీ కార్మికుల జాడ కని పిం చలేదు. కేరళ నుంచి రప్పిం చిన ప్రత్యేక జాగిలాలు సైతం కార్మికుల జాడ గుర్తిం చలేక పోయాయి మట్టి, బురద నీరు ఉండడంతో రాడార్ మిషన్ ద్వారా గుర్తిం చిన స్థానాల్లోనే జాగిలాలు సైతం గుర్తిం చినట్లు రెస్క్యూబృం దాలు పేర్కొం టున్నారు. టీబీఎం మిషన్‌కింద కార్మికులు ఇరు క్కొని ఉండొచ్చనే అనుమానంతో మిషన్‌ను ఎక్కడికక్కడే కట్ చేస్తూ దాని శక లాలను బయటకు తీస్తున్నారు. అక్కడక్కడ దుర్గంధం వస్తుం దని చెబుతున్నప్పటికీ కట్టర్ మిషన్ పొగకు జాగిలాలు మృతదేహాలు ఉన్న స్థలాలను పసిగట్ట లేక పోతున్న ట్లుగా తెలుస్తున్నది. కేరళ నుంచి జాగిలాలు రప్పించినా, మద్రాస్ ఐఐటీ టీమ్‌తో రెస్క్యూ ఆప రేషన్ చేపడుతున్నా మృతుల ఆచూకీ మాత్రం లభించడం లేదు. మరోసారి నిపుణుల బృందం టన్నెల్‌ను పరి శీలిం చారు. మట్టి, బురదను తరలించేం దుకు కన్వేయర్ బెల్ట్‌కు మరమ్మతులు చేపట్టినట్లు చెబుతున్నా శనివారం విని యోగంలోకి రాలేదు. దీంతో టీబీఎం మిషన్‌ను కట్ చేస్తూ శక లాలను లోకో ట్రెయిన్ ద్వారానే బయటకు తరలిస్తున్నారు. టన్నెల్ లోపల 13.950 కిలో మీటర్ల వరకు రెస్క్యూ బృందాలు వెళ్లాయి. మిగిలిన 50మీటర్లలో సహా యక చర్యలు చేపట్టేందుకు చాలా ప్రమా దకర పరిస్థితి నెలకొన్నది. చివరి 50మీటర్లలో భారీగా బురద, మట్టి, బండరాళ్లు పేరుకుపోయి టన్నెల్ మొత్తం నిండిపోయి ఉన్నది. పైభా గంలో మెత్తగా ఉండి మట్టి, బండరాళ్లు కూలిపడే ప్రమా దముం దని కార్మికులు చెబుతున్నారు. అయితే టన్నెల్ లోపల కంపార్ట్‌మెంట్‌లో మృతదేహాలు చిక్కుకొని ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎన్‌జీఆర్‌ఐ, జియోగ్రా ఫికల్ సర్వే ఆఫ్ ఇండియా, క్యాడవర్ డాగ్ బృందం, ర్యాట్‌మైనర్స్, రోబోటిక్ రంగాల నిపుణులు ఎన్ని రకాలుగా ప్రయత్నిం చినా కార్మికుల జాడ మాత్రం కానరావడం లేదు.

**టన్నెల్‌లో ప్రమాదం జాతీయ విపత్తు : మంత్రి ఉత్తమ్‌కుమార్**

ఎస్‌ఎ ల్‌బీసీ ప్రమాద ఘటన జాతీయ విపత్తు అని, సొరంగంలో చిక్కుకున్న కార్మికులను రక్షిం చడానికి సహా యక చర్యలు చేపడుతున్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమా ర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన సొరం గాన్ని పరిశీలిం చారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి మాట్లాడుతూ టన్నె ల్‌లో జరు గుతున్న ఆప రేషన్ గురించి వి వరిం చారు. రెస్క్యూ ఆప రేషన్‌ను పర్యవేక్షిస్తున్న రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కార్యదర్శి అర వింద్‌కుమార్, ఆర్మీ కమాండెం ట్ పరిక్షిత్ మెహ్రా రెస్క్యూ వివరాలను వెల్ల డించారు. సహా యక చర్యల్లో అవాంతరాలను అధిగమిస్తూ వేగంగా చ ర్యలు కొన సాగుతా యని, లోపల ఆక్సిజన్ స్థాయి లేకపోవడం, నీరు అధికంగా ఊరడం, టీబీఎం ధృడమైన లోహ శక లాలు రాళ్లు, మట్టితో కూరుకుపోయి ఇ బ్బం దులు ఎదుర వుతున్నా యన్నారు. ఇందుకు మంత్రి స్పందించి సహాయక చర్యలు కొన సాగించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, రెస్క్యూ సిబ్బందికి సైతం ప్రమాదం జరిగే అవకాశం ఉన్నం దువా రోబోటిక్ నిపుణులతో సహా యక చర్యలు చేపట్టేందుకు రూ.4కోట్ల నిధులు ఖర్చుచేయనున్నట్లు తెలిపారు. మ ళ్లీ 11వ తేదీన టన్నెల్‌ను పరిశీలిస్తామని స్పష్టం చేశారు. మంత్రి వెంట కలెక్టర్ సంతోష్, ఎస్పీ వైభవ్‌గైక్వాడ్ రఘునాథ్, మిలటరీ ఇంజినీర్ వికాస్‌సింగ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ కమాండెంట్ ప్రసన్నకుమార్, ప్రభాకర్, సింగరేణి, రైల్వే జీఆర్‌ఐ, హైడ్రా ఉన్న తాధికారులు పాల్గొన్నారు.



టన్నెల్ లోపల పనులు చేపడుతున్న మినీ జేసీబీ, రెస్క్యూ సిబ్బంది